ప్రజాశక్తి

సోమవారం 27 జనవరి 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

జిల్లా సమగ్రాభివృద్ధికి పునరంకితం

గణతంత్ర దినోత్సవ సందేశమిస్తున్న విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్

- గణతంత్ర వేడుకల్లో విశాఖ, అనకాపల్లి జిల్లా కలెక్టర్లు హరేంధిర ప్రసాద్, విజయకృష్ణన్
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కదిలిన ప్రగతి శకటాలు
- పలువురికి ప్రతిభా పురస్కారాల ప్రదానం
- సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబిస్తూ స్టాల్స్ ఏర్పాటు
- వాడవాడలా రిపబ్లిక్ డే సంబరాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ, అనకాపల్లి విలేకరులు

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అట్టహాసంగా జరిగాయి. గణతంత్ర స్ఫూర్తి నింపాయి. జిల్లా కేంద్రాల్లో జరిగిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి అందరూ పునరంకితమవ్వాలని విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ గణతంత్ర సందేశమిచ్చారు. వేడుకల్లో భాగంగా తలపెట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలను అతిథులు అందజేశారు.

విశాఖలో..

విశాఖ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా డిసిపి మేరీ ప్రశాంతితో కలిసి ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఎన్వి.రమణ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీయ

గిరిజన నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులు

జెండా వందనం చేస్తున్న విజయకృష్ణన్

జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ కలెక్టర్ అభివృద్ధి నివేదికను చదివి మిగతా 2లో..

పాలను తిరిగి ఇస్తామనడం దుర్మార్గం

▶ వార్త 6లో..

పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరి గెలుపునకు కృషి

▶ వార్త 6లో..

శాంతారామ్‌కు ఇండియన్ పోలీస్ మెడల్

▶ వార్త 6లో..

మాంసం దుకాణాలకు జరిమానా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గణతంత్ర దినోత్సవం రోజున జివిఎంసి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన మాంసం దుకాణాల నుంచి అపరాధ రుసుం వసూలు చేసి, మాంసం, చికెన్, చేపలను స్వాధీనం చేసుకున్నామని జివిఎంసి చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ డాక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జివిఎంసి పరిధిలో తెరిచిన చికెన్, మటన్, చేపల దుకాణాలపై వెటర్నరీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన దుకాణదారుల నుంచి రూ.16 వేల అపరాధ రుసుము వసూలు చేశామని, 240 కిలోల చికెన్, 43 కిలోల మటన్, 110 కిలోల చేపలు, రొయ్యలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

ఉక్కు రక్షణకు పోరాటం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సి ఉందని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ నాయకులు జివిఎన్.చలపతి అన్నారు. ఆదివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్, రాజ్యాంగ రక్షణ కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ హయాంలో మానవ హక్కులకు విఘాతం కలుగుతోందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా పాలకుల విధానాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర నాయకులు కె.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను, కార్మికులను, పెన్షనర్లను పట్టించుకోకుండా తనదైన శైలిలో గ్లోబల్ ప్రచారం చేస్తోందన్నారు. ప్రజల్లో చీలికలు తెచ్చి పబ్బం గడుపుకుంటోందని మిగతా 2లో..

గణతంత్ర స్ఫూర్తితో..

కార్మిక, రైతు చట్టాలను రక్షించుకుందాం

- అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపు
- మోడీ ప్రభుత్వ విధానాలపై నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం లౌకిక, ప్రజాస్వామ్య హక్కులను హరిస్తోందని, కార్మిక, రైతు చట్టాలకు తూట్లు పొడుస్తోందని, ఈ నేపథ్యంలో 76వ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో కార్మిక, రైతు చట్టాలు, రాజ్యాంగ రక్షణ కోసం అందరూ కృషి చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఇతర అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఆదివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ క్రమంలో జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఆశీల్‌మెట్ట వరకు, అక్కడి నుంచి తిరిగి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ కార్మిక ప్రదర్శన నిర్వహించారు.

విశాఖలో ప్రతిజ్ఞ చేస్తున్న సిహెచ్.నర్సింగరావు, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశంలో రైతాంగం 65 శాతం ఉన్నా వారి పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని తీసుకురావడం వంటి చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడిందన్నారు. అదే సమయంలో కార్మిక హక్కులు కాలరాసే విధంగా కార్మిక మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు

కార్మిక, రైతు చట్టాలను రక్షించుకుందాం

చట్టాలను సవరించి నాలుగు లేబర్‌కోడ్స్‌ను తెచ్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలో పౌర హక్కులు కోల్పోతున్నామన్నారు. ఉద్యమాలపైన, నాయకులపైన దాడులకు పాల్పడుతున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగేళ్లగా విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ఉద్యమం జరుగుతున్నా మోడీ ప్రభుత్వం ఎలాగైనా ప్రైవేట్‌వారికి ప్లాంట్‌ను కట్టబెట్టే విధంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దేశాన్ని ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అభివృద్ధి చేసుకునేందుకు రాసుకున్న రాజ్యాంగాన్ని నేడు బిజెపి హిందూ మత రాజ్యాంగంగా మార్చడానికి కుట్రలు చేస్తోందన్నారు. ఉపాధి ఉన్నత వర్గాలకు పరిమితమయ్యే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మోడీ చర్యలతో పాటు రాష్ట్రంలో ఎన్‌డిఎకు సహకరిస్తున్న పార్టీలపైనా, ప్రభుత్వాల విధానాలపైనా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎపిఎఫ్‌టియు నాయకులు దేవా, గణేష్ పాండా, ఎఐసిటియు నాయకులు శంకరరావు, సిఐటియు నాయకులు పి.మణి, జి.అప్పలరాజు, ఒ.అప్పారావు, పి.వెంకటరావు, వి.నరేంద్ర కుమార్, కెఎం.కుమార మంగళం, టి.నూకరాజు, వి.కృష్ణారావు, ఎఐటియుసి నాయకులు జిఎస్‌కె.అచ్యుతరావు, ఎస్‌కె.రెహ్మాన్, కె.సత్యాంజనేయ, బూసి వెంకటరావు, కసిరెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలంతా కృషి చేయాలని రైతు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అనకాపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్‌దరి సిఐటియు కార్యాలయం నుంచి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు ప్రదర్శన నిర్వహించి అక్కడ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అందరూ రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. శంకరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, రైతు నాయకులు బాలు గాడి, రెడ్డిపల్లి అప్పలరాజు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మోహనరావు మాట్లాడారు. కార్పొరేట్ శక్తుల రూ.16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన కేంద్రం రైతులకు ఉన్న రూ.4 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయమంటే చేయలేదన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరుగుతోందని, ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడం, ప్రయివేట్ సంస్థలకు కట్టబెట్టడం చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి, ఆర్‌ఎస్ఎస్ హిందూ మతతత్వ శక్తులు మార్చేయాలని చూస్తున్నాయన్నారు. మతాలు, కులాలు మధ్య చిచ్చు పెట్టి కార్పొరేట్ విధానాలు సులువుగా అమలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కార్మిక, రైతు సంఘాల నాయకులు జి.కోటేశ్వరరావు, గనిశెట్టి సత్యనారాయణ, వివి.శ్రీనివాసరావు, రొంగలి రాము, దేముడు నాయుడు, గండి నాయనబాబు, సదాశివ, తెలయ్యబాబు, శంకరరావు, బ్రహ్మాజీ, రాజేష్, ఎ.రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : రైతుల సమస్యలపై స్థానిక అబీద్ సెంటర్‌లో రైతు, వ్యవసాయ, కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ, వ్యవసాయ పెట్టుబడులకి రుణాలు అందక, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి బాబులు, సిపిఐ నర్సీపట్నం టౌన్ కార్యదర్శి జి గురు బాబు, రైతు సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు లక్ష్మి పాల్గొన్నారు.

ఉక్కు రక్షణకు పోరాటం

విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తున్నారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు వై.అప్పారావు మాట్లాడుతూ కార్మిక హక్కులు హరించబడుతున్నాయన్నారు. సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రైల్వే రాయితీని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంవి.త్రినాథ్, రాం ప్రభ, వి.తులసీరాం, అనపర్తి అప్పారావు, ఎస్.సూరపడు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి పండ్లు అందజేత

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కొబ్బరితోట ప్రాంతంలోని విద్యార్థి ట్యూషన్ సెంటర్‌లో చదువుతున్న విద్యార్థులు గత ఏడాది తీసుకున్న నిర్ణయంలో భాగంగా వన్ టౌన్ ఏరియాలో ఉన్న అనాథాశ్రమానికి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు ఎం.ఎల్లాజీ మాట్లాడుతూ ట్యూషన్ సెంటర్ విద్యార్థులు ప్రతి ఏటా తమ పుట్టినరోజులకు చాక్లెట్లు పంచకుండా ఆ డబ్బులు దాచుకొని, ఈ విధంగా ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి పునరంకితం

(మొదటి పేజీ తరువాయి..) వినిపించారు.

కమనీయం.. రమణీయం

వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు.

కదిలిన ప్రగతి శకటాలు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ తొమ్మిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖపై జీవీఎంసీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యా శాఖ, ఎస్-ఎస్, దీపం-2 పథకంపై సివిల్ సప్లైస్, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంపై వైద్యారోగ్య శాఖ, పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డిఆర్‌డిఎ, మహిళా సాధికారతను తెలియజేస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పిఎం సూర్యఘర్ విశిష్టతను తెలియజేస్తూ ఇపిడిసిఎల్, ప్రగతికి 10 సూత్రాల స్వర్ణాంధ్ర సాకారం అనే అంశంపై గృహ నిర్మాణ శాఖ, విఎంఆర్‌డిఎ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశాలతో కూడిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

వివిధ రకాల ఉత్పత్తులను, కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ, పశుసంవర్ధక, హార్టికల్చర్, ఎపిఎంఐపి, మత్స్యశాఖ, ఐసిడిఎస్, డ్వామా, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.39.90 లక్షలతో సమకూర్చిన వివిధ పరికరాలను, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా కేజ్ యూనిట్లను, డస్ట్ బిన్లను, నగదు ప్రోత్సాహక పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

శకటాల ప్రదర్శనలో విజేతలు

ప్రగతి విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖపై జివిఎంసి తయారు చేసిన శకటం అందరినీ విశేషంగా ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డిఆర్‌డిఎ ప్రదర్శించిన శకటం ద్వితీయ స్థానం సొంతం చేసుకోగా, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై విఎంఆర్‌డిఎ రూపొందించిన శకటం తృతీయ స్థానంలో నిలిచింది.

అనకాపల్లిలో..

అనకాపల్లి పట్టణంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ విజయ కృష్ణన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా తో కలిసి పోలీసు పరేడ్‌ను పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. శకటాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం.జాహ్నవి, ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృథ్వీతేజ్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషను ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఎపి గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

ఘనంగా కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంవిపి.కాలనీలోని కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలుపై డాక్టర్ ఎన్.ఎన్.రాజు ప్రసంగించారు. మత్తు పదార్థాల బారిన పడి యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోవడం

ఎమ్మెల్యే వెలగపూడికి స్వాగతం పలుకుతున్న నిహాల్, తదితరులు

ఆందోళన కలిగిస్తోందని, వాటికి దూరంగా ఉండాలని కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకులు, మానసిక వైద్యులు డాక్టర్ నిహాల్ సూచించారు. శిబిరానికి వచ్చిన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి నెలా రెండో శనివారం మత్తు పదార్థాల అలవాటు మాన్పించే మందులు ఉచిత పంపిణీ ఎంవిపి ఉషోదయ దగ్గరగల కౌసల్య కౌన్సెలింగ్ సెంటర్ వద్ద జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విష్ణుకుమార అహం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

స్టీల్‌ప్లాంట్ కార్మికులకు ఇష్టంలేకపోతే విఆర్ఎస్ తీసుకోవాలని, రాజీనామా చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చేసిన వ్యాఖ్యలు పుండుమీద కారం చల్లినట్లయింది. ఉక్కు పరిరక్షణకు సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్న, కొన్ని నెలలుగా ప్రతినెలా జీతాలు చెల్లించకపోయినా పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల పట్ల సానుభూతితో మాట్లాడాల్సిన ఎమ్మెల్యే అధికార అహంకారం చూపించారు. ప్రజాప్రతినిధినన్న స్పృహ కోల్పోయి, బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శించుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ విడుదల చేయనేలేదు. ఆ ప్యాకేజీ ఉపయోగం ఎంతుంటుందో తెలీనేలేదు కానీ డబుల్ ఇంజిన్ సర్కారు డొల్లతనాన్ని గొప్పతనంగా మాట్లాడ్డం సిగ్గులేనివారు చేసే దుష్కార్యం. కార్మికుల పోరాటంతో ప్యాకేజీ రాలేదని, పోరాటాన్ని తక్కువ చేయడానికి రాజుకు నాలుకెలా తిరిగిందో అర్థంకావడంలేదు. ఆయనే కాదు, కూటమి ప్రభుత్వంలోని టిడిపి, జనసేన, బిజెపి ప్రజాప్రతినిధులు స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోలేని తమ చేతకానితనాన్ని అంగీకరించి తమ పదవులకు రాజీనామా చేస్తే ప్రజల నుంచి కాస్తయినా గౌరవం దక్కుతుంది. పదవుల పోగొట్టుకొని పదవులు పట్టుకొని వేలాడే వారికంటే స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పోరాడుతున్న కార్మికులకే ఆ కీర్తి దక్కుతుంది. ఈ సత్యాన్ని భరించలేకనే ఇష్టంలేకపోతే కార్మికులు రాజీనామా చేయాలని విష్ణుకుమార్ రాజు వివేకం కోల్పోయి అసహనం ప్రదర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరించబోమని

మోడీ ప్రభుత్వంతో ప్రకటించి, సొంత గనులు కేటాయించగలిగేలా చేయగలిగితే డబుల్ ఇంజిన్ సర్కారును ప్రజలు హర్షిస్తారు. సర్కస్‌లో ఫీట్లు వేసినట్లు ప్రజల మధ్య వేస్తే సర్కారును ఛీత్కరిస్తారు. ఏ మాత్రం శక్తి, చిత్తశుద్ధి వుంటే స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ కాదు, సొంత గనులు కేటాయించి, ప్రయివేటీకరణ ముప్పు తప్పించి ప్రజల ముందుకు రావాలి.

డబుల్ ఇంజిన్ సర్కారు ఏమీ చేయలేకపోయినా చేసినట్లు భ్రమలు కల్పిస్తోంది. లేనిది వున్నట్లు ఊహించి సంతృప్తి చెందమంటోంది. విజన్ 2047 చూసి బంగారు కలలు కనమంటోంది. గ్రామీణ ప్రాంతంలో మూతవేసిన తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సహకార సుగర్ ఫ్యాక్టరీలు ఆధునీకరించి పునరుద్ధరించకుండా, సాగునీటి వనరులు అభివృద్ధికి నిధులు కేటాయించకుండా వ్యవసాయ రంగంలో ఏటా 15 శాతం వృద్ధి ఎలా సాధ్యమవుతోంది ?. అతివృష్టి, అనావృష్టి బారినపడుతున్న రైతుకు సాగు చిక్కులు తొలగించకుండా, పండిన పంటకు గిట్టుబాటు ధరకు హామీ ఇవ్వకుండా వారి ఆదాయాలెలా మెరుగుపడతాయి ?.

అనకాపల్లి జిల్లాలో ఐదేళ్లలో జిడిపి, ప్రజల తలసరి ఆదాయం పెంచడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇటీవల ప్రకటించడం హాస్యాస్పదంగావుంది. ప్రణాళికలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారో చెప్పడంలేదు కానీ తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పడం ప్రజలను భ్రమల్లోపెట్టి మోసగించడం తప్ప ఇంకేమందిి.

కేసుల మధ్యవర్తిత్వానికి శిక్షణ

ప్రజాశక్తి-లీగల్ : కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించడంలో న్యాయవాదులకు సోమవారం నుంచి శుక్రవారం వరకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లాప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ శిక్షణలో 22 మంది విశాఖపట్నం న్యాయవాదుల సంఘం సీనియర్ న్యాయవాదులు, విరమణ పొందిన ఎనిమిది మంది సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు శిక్షణ పొందనున్నారు. ఈ నెల 27 నుంచి 31వ తేదీ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుకు చెందిన సీనియర్ మీడియేషన్ ట్రైనర్స్ ఆర్.రతన్‌తార, సత్యారావు శిక్షణ ఇవ్వనున్నట్లు విశాఖపట్నం జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటశేషమ్మ తెలిపారు. శిక్షణ పొందిన వారితో భవిష్యత్తులో కేసుల పరిష్కారాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ : బక్కన్నపాలెం ఇండోర్ సబ్ స్టేషన్ పరిధి 11 కెవి శంభువానిపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు జోన్ -3 డిఇ పి.శ్రీనివాసరావు తెలిపారు. బక్కన్నపాలెం, ఎన్‌టిఆర్.కాలనీ, లచ్చిరాజు లే-అవుట్, రైల్వే లే-అవుట్, పోలీస్ బెటాలియన్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

గాయాలతో ఉన్న వ్యక్తికి సహాయం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని ఎస్ఆర్.పురం సమీపం దువ్వపాలెం బస్ స్టాప్ వద్ద నిస్సహాయ స్థితిలో ఒంటిపై చిన్నచిన్న గాయాలతో పడి ఉన్న వ్యక్తికి పోలీసులు సహాయం అందించారు. గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటుగా వెళుతున్న పౌర సంక్షేమ సంఘ కార్యదర్శి తోట ఆశ్వరూప్ గమనించి సిఐ సి.హెచ్.వాసునాయుడుకు సమాచారం అందించారు. సిఐ స్పందిస్తూ ఎఎస్ఐ పైడిరాజును సంఘటన స్థలానికి వెళ్లమని ఆదేశించారు. ఎఎస్ఐ ఘటనా స్థలానికి వెళ్లి అంబులెన్స్ రప్పించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కెజిహెచ్‌కు తరలించారు. గాయపడిన వ్యక్తి భీమిలి మండలం దొరతోటకు చెందిన విగ్నేశ్వరరావుగా గుర్తించారు.

ఇంటర్ విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్న పేద విద్యార్థినికి స్థానిక ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం రూ.10 వేలు సాయం చేశారు. సాయం చేసిన అసోసియేషన్ సభ్యులకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సాయం చేసిన వారిలో అసోసియేషన్ సభ్యులు వి.రాజు, కె.సన్నీ, ఎం.సూర్యశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వెల్లంకి సర్వీస్ రోడ్డులో మురుగు నీరు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ పరిధిలోని నారాయణ కళాశాల సమీపంలో కాలువలు శిథిలం కావడంతో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తోంది. సర్వీస్ రోడ్డులో ప్రయాణించే స్థానికులు, ప్రయాణికులు పలు ఇబ్బందులుపడుతున్నారు. వెల్లంకి గ్రామం నుంచి మురుగు నీరు పోవడానికి సర్వీస్ రోడ్డు పక్కగా కాలువలు ఏర్పాటు చేశారు. నారాయణ కళాశాల సమీపంలో రోడ్డు శిథిలం కావడంతో మురుగునీరు నేరుగా సర్వీస్ రోడ్డులోకి పోతుంది. ఈ రోడ్డు లోతుగాఉండటంతో పక్కకు పోవడానికి అవకాశం లేక మురుగు కూపంగా తయారైంది. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ రోడ్డులో మురుగు నీరు చేరడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ గ్రామపంచాయతీ అధికారులు పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వెల్లంకి సర్వీసు రోడ్డులో చేరిన నీరు

యథాతథంగా మాంసం విక్రయాలు

ప్రజాశక్తి-పెందుర్తి : రిపబ్లిక్ డే సందర్భంగా మాంసం విక్రయాలు చేపట్టకూడదని ప్రభుత్వ ఆదేశాలున్నా వ్యాపారులు పట్టించుకోలేదు. నాయుడుతోట నుంచి పెందుర్తి వరకు కొన్నిచోట్ల యథాతథంగా మాంసం విక్రయాలు జరిపారు. అధికారులు చూసీ ఉన్నట్లు వ్యవహరించడం వల్లే మాంసం విక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొన్ని షాపులు మాత్రమే తెరవడంతో అధిక ధరకు మాంసం విక్రయాలు జరిపారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గణతంత్ర దినోత్సవం రోజునైనా అధికారులు నిబంధనలు పటిష్ఠంగా అమలయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా విసిసి మధురవాడ జోన్ మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-మధురవాడ : వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (విసిసి) మధురవాడ జోన్ మహాసభ శ్రీ వేంకటేశ్వర విద్యా పీఠ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసిసి జిల్లా కన్వీనర్ కె.సుశీల, కో-ఆర్డినేటర్ పి.సతీష్, విసిసి వ్యవస్థాపకులు కె.రమాప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలు ప్రపంచంలో అత్యంత విలువైన వారన్నారు. అటువంటి పిల్లలు నేడు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పౌష్టికాహార లోపం, మత్తు, గంజాయి, మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారడం, ఉపాధి అవకాశాలు లేక నేర ప్రవృత్తి పెరగడం పిల్లల్లో కనిపిస్తోందని పేర్కొన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు పిల్లల మధ్య స్నేహ భావాన్ని, శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంచడం సంస్కృతి, కళలు నేర్పించడం, క్రీడలను ప్రోత్సహించడం, పర్యావరణంపై అవగాహన పెంపొందించడం, సమాజంలో వారి పాత్రను తెలియ చెయ్యడం, శ్రమ పట్ల గౌరవం, సమిష్టితత్వాని పెంపొందించడం, సైన్సు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించడం, ఇతరులకు సహాయపడడం ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని విసిసి పనిచేస్తుందని చెప్పారు. మహాసభలో డి.శైలజ నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం ఏరియా వారీగా చర్చించి ప్రణాళిక చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

సభలో జోన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా డి.శైలజ, కో-కన్వీనర్లుగా పుష్ప, లక్ష్మీ, సభ్యులుగా లీల, సుజాత, ఆదిలక్ష్మి, కరుణ, ఈశ్వరి, పద్మ ఎన్నికయ్యారు. ప్రెసిడెంట్‌గా దేవి, సెక్రటరీగా నందినీ, వైస్ ప్రెసిడెంట్‌గా ప్రమీల, జాయింట్ సెక్రటరీగా వాసవి, విష్ణుప్రియ ఎన్నికయ్యారు. కమిటీలోకి జాహ్నవి, ఉషా రాణి, సునీతలను తీసుకున్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి -తగరపువలస : ప్రస్తుత పోటీ ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అందిపుచ్చుకోవాలని స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సూచించారు. 'భారత దేశాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో విశ్వ గురువుగా నిలబెట్టే దిశగా కట్టుబడి ఉన్నాం' అంటూ ఆదివారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఎఐసిటిఇ లక్ష్యానికి అనుగుణంగా ఈ తరహా కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి.సత్యనారాయణ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి పి.శ్రీలక్ష్మి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి -ఆనందపురం : చిన్నతనం నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని బిషప్ పాల్ విక్టర్ పేర్కొన్నారు. మండలంలోని దుక్కవానిపాలెం టోల్ గేటు సమీపంలోని షారోన్ గ్రౌండ్స్‌లో బిషప్ పాల్ విక్టర్ ఆధ్వర్యాన నెక్స్ట్ జెన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ పాల్ విక్టర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులుగా తయారు కావాలన్నారు. భవిష్యత్తులో స్వతంత్రులుగా నిలబడాలన్నారు. అందుకు కావలసిన సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు మాట్లాడుతూ, నేటి బాలలు సమాజ సేవకు పాటుపడాలన్నారు. అనంతరం వెయ్యి మందికి పైగా బాల, బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సుధాకర్ పాల్, రాజ్ కుమార్, క్రైస్తవ ఉద్యమ నాయకులు ప్రేమ్ మతరంగ, రెవరెండ్ ప్రకాష్, జంగం జోషి, జార్జిబాబు, జాన్, పాసెస్ ఫెలోషిప్ ప్రభుదాస్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నంలో..

ఇషిత మృతి

ప్రజాశక్తి- భీమునిపట్నం : పురుగుల మందు తాగి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జివిఎంసి రెండో వార్డు ఆదర్శనగర్, గొల్లవీధికి చెందిన ఐదేళ్ల బాలిక ఇషిత పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందినట్లు సిఐ సుధాకర్ తెలిపారు. పురుగుల మందు తాగి తల్లి మహంతి మాధవి (25), 18 నెలల చిన్న కుమార్తె రితిక్ష శనివారం మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనలో చికిత్స పొందుతున్న పెద్ద కుమార్తె ఇషిత కూడా ఆదివారం మృతిచెందారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పురుగుల మందు తాగిన ఘటనలో తల్లి, ఇద్దరు కుమార్తెలు మృతి చెందడం స్థానికులను తీవ్రంగా కలచి వేసింది. ఎస్ఐ జి.హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం తర్లువాడ యూనిట్ పాలవలసలో ప్రకృతి వ్యవసాయ సాగు భూములను వేజనింజన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్ నెదర్లాండ్ ప్రెసిడెంట్ ఐఆర్.సౌక్జే హీమోవార, ఆసియా వేజనింజన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్ అకౌంట్ మేనేజర్ జెకెడి.కల్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పాటించే పద్ధతులు, మార్కెటింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తర్లువాడ గ్రామంలో అవని ఆర్గానిక్ స్టోర్‌ను సందర్శించారు. రైతుల నుంచి నేరుగా కొని ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేస్తున్నట్లు స్టోర్ ప్రతినిధులు వివరించారు. ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రముఖ హోమియోపతి వైద్యులు, ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త కొంగర రమేష్‌తో నెదర్లాండ్ బృందం పలు విషయాలను చర్చించింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా అధికారి ఎ.మోహనరావు, భీమిలి ఎడిఎ విజయేంద్రప్రసాద్, ఆనందపురం మండల ఎఒ సంధ్యా రత్నప్రభ, విహెచ్ఎ దీపిక, ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఎ బి.శ్రీనివాస చక్రవర్తి పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరం

ప్రజాశక్తి -మధురవాడ : విశాఖ ఐ హాస్పిటల్ సౌజన్యంతో పి.ఎం.పాలెంలోని లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ ఫౌండర్ ప్రెసిడెంట్ పి.ఏసుపాదం ఆధ్వర్యాన బేతని పాఠశాల ప్రాంగణంలో ఉచిత ఐ క్యాంప్ నిర్వహించారు. విశాఖ ఐ హాస్పిటల్ డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లద్దాలను ఉచితంగా అందించారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్టు ద్వారా ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు.

కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొత్స రాము

ప్రజాశక్తి-ఆనందపురం : జాతీయ కాపు సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొత్స రాము నియమితులయ్యారు. శొంఠ్యాం పంచాయతీ గుమ్మడివానిపాలెం గ్రామానికి చెందిన బొత్స రామును నియమిస్తూ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర మురళీకృష్ణ నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం అభివృద్ధికి పనిచేస్తానని పేర్కొన్నారు. తనకు బాధ్యతను అప్పగించిన అధ్యక్షులకు, కాపు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలకు మంచినీటి డిస్పెన్సర్ వితరణ

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం జడ్పీ హైస్కూల్ 2011-12 పూర్వ విద్యార్థులు కొంతమంది ఆర్థిక సహాయంతో పాఠశాలకు మంచినీటి డిస్పెన్సర్ అందజేశారు. స్థానిక నాయకులు చందక సూరిబాబు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఆర్‌కె.పట్నాయక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ధనియాల సాయి, దుక్క భాస్కరరావు, టి.చంద్రశేఖర్, పి.సాయి, నాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్లో మాక్ పార్లమెంట్

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ విద్యార్థులు పాఠశాల 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాక్ పార్లమెంట్ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఆదివారం జరిగిన పార్లమెంట్ అనుకరణ విధానం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేశారు. స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు బెస్ట్ అవార్డు ఇచ్చి అభినందించారు.

ప్రతి అక్షరం-ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
అనుభవం కలిగిన
సబ్ ఎడిటర్
కావలెను
ప్రజాశక్తి కార్యాలయం
ప్లాట్ నెం.3, జి.బ్లాక్, ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఎం.వి.వి.అపార్ట్‌మెంట్ ప్రక్కన
విశాఖపట్నం-530046
ఫోన్ : 9491570765

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు.

పెందుర్తి : తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ వెంకటరావు ఆధ్వర్యాన, 97వ వార్డు పరిధి వుడా కాలనీ, రైల్వే విహార కాలనీలో ఉడా కాలనీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విన్నకోట రాము, నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ వర్మ పతాకావిష్కరణ చేశారు. పెందుర్తి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఆడారి రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి సత్యం ప్రసంగించారు, గ్రంథాలయాధికారి బత్తిన సూర్యకళ, బలివాడ కృష్ణప్రియ, లక్ష్మీతేజ పాల్గొన్నారు

పద్మనాభం : మండలంలోని 9 జిల్లా పరిషత్ హైస్కూళ్ళు, కెజిబివి, రెండు ప్రాథమికోన్నత, 47 ప్రాథమిక పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. పద్మనాభం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.ఆనందకుమార్, పోలీస్ స్టేషన్లో సిఐ సిహెచ్.శ్రీధర్ జెండాలను ఎగరవేశారు.

మధురవాడ : గీతం విశ్వవిద్యాలయంలో జాతీయ పతాకాన్ని జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ఎగురవేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.బాలకుమార్, యు.విజయకుమార్, పాల్గొన్నారు.

శిల్పారామం జాతరలో జోష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యాన శాస్త్రీయ, దేశ భక్తి గీతాలు ప్రదర్శించారు. కుశాల్, మోహన, వోసిని, దీపిక, దన్విక, శ్యామల, నవ్య, మశ్విత, హరిత, పావని, మేనిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. పరిపాలనాధికారి విశ్వనాథ్‌రెడ్డి పర్యవేక్షించారు.

కొమ్మాదిలో కెవిపిఎస్, మధురవాడ దళిత సంఘాల ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో కెవిపిఎస్‌జిల్లా ఉపాధ్యక్షులు సియ్యాద్రి పైడితల్లి, ఎస్.పైడిరాజు జెండాను ఎగురవేశారు. జివిఎంసి 5 వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో కార్పొరేటర్ మొల్లి హేమలత జెండాను ఎగురవేశారు. 7వ వార్డులో కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, వెంకటరావు, జోన్ 2 కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ ఫణిరామ్, పిఎం.పాలెం స్టేషన్ వద్ద సిఐ జి.బాలకృష్ణ, వాంబే కాలనీలో బిజెపి ఆధ్వర్యాన, జోన్-3విద్యుత్ కార్యాలయం వద్ద డిఇ పోలాకి శ్రీనివాసరావు జెండాలు ఎగురవేశారు.

భీమునిపట్నం : మండలం, జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఒకటో జోన్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ పిల్లి ప్రేమ ప్రసన్న వాణి, స్థానిక ప్రభుత్వ డైట్‌లో ప్రిన్సిపల్ ఎం.జ్యోతికుమారి త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక సన్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటులు, రచయిత, దర్శకుడు అవసరాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, అధ్యక్షులు లక్ష్మీలావణ్య పాల్గొన్నారు.

భీమిలి మండలం మజ్జిపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.ఉషారాణి, రిటైర్డ్ ఆర్మీ అధికారి ఎం.శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు

ఆనందపురం : ఆనందపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపిపి మజ్జి శారద ప్రియాంక , ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, ఇఒపిఆర్‌డి బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

శొంఠ్యాంలోని శ్రీ వెంకట్ విద్యాపీఠ్‌లో జరిగిన వేడుకల్లో నాయకులు లెంక రాంబాబు, కోరుకొండమూర్తి, స్వామి నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి పాటలు పాడారు. ఆనందపురం రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్, సిజిఎం జిఆర్.వసంత, ఐటిబిపి బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ వై.రెడ్డి, ప్రిన్సిపాల్ మంగలక్ష్మి పాల్గొన్నారు. కస్తూరిబా విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎస్.లావణ్య, ఎస్‌ఎంసి ఛైర్మన్ కె.శివాజీ, వైస్ ఛైర్మన్ మంగ పాల్గొన్నారు.

సీతమ్మధార : అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తహశీల్దార్ రమేష్‌బాబు, ఆర్‌ఐ ప్రేమలత, డిప్యూటీ తహశీల్దార్ త్రినాధరావు పాల్గొన్నారు. నాలుగో పట్టణ, ద్వారకా పోలీస్ స్టేషన్లో సిఐలు సత్యనారాయణ, వెంకటరమణ ఆధ్వర్యాన జెండాలు ఎగరవేశారు. స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సీతమ్మధారలోని తన కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. పద్మ పూజిత వీల్ స్మార్ట్ సంస్థ కార్యాలయంలో ఛైర్మన్ బసవరాజ్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. విక్టరీ బైక్స్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు హరి, రాజేష్ పాల్గొన్నారు.

ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారం మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి మహేష్‌బాబు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన జైలు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైలు ఉప పర్యవేక్షణాధికారులు ఎస్.సాయిప్రవీణ్, సిహెచ్.సూర్యకుమార్ పాల్గొన్నారు.

చినగదిలి, దీనదయాల్‌పురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో పర్యవేక్షణాధికారి కె.వీరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భవాని, వార్డు టిడిపి అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఎగురేశారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 120మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను సిఎండి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.చంద్రం, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

లయన్స్ కేన్సర్ ఆస్పత్రిలో సంస్థ ప్రతినిధి ఉమామహేశ్వరరావు జెండా ఎగురవేశారు. బుల్లయ్య కాలేజీలో జరిగిన వేడుకల్లో మధుకుమార్ పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, తులసి పాల్గొన్నారు.

ములగాడ : బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం, క్రాంతినగర్ గ్రామ సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన

బాపూజీ గ్రామాభ్యుదయ సంఘం వద్ద వేడుకల్లో జగ్గునాయుడు

వేడుకల్లో ఆర్మీ మాజీ ఉద్యోగి కోసిరెడ్డి అప్పారావు జెండాను ఎగురవేశారు. సంఘం గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కె.వరదేశినాయుడు, కనకారావు, పి.సురేష్ పాల్గొన్నారు.

గాజువాక : కణితి నిర్వాసిత ఎస్‌సి కాలనీలో వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్‌వర్మ, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.చిరంజీవి, జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న, నడుపూరు నూకరాజు పాల్గొన్నారు. 67వ వార్డు పరిధి సాయిరాంనగర్‌లోని స్వామి విద్యానికేతన్ హైస్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.హేమలత, పాఠశాల కరస్పాండెంట్ పాలూరు దేవి, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విశాఖపట్నం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ పి.లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

భెల్ హెచ్‌పివిపి యూనిట్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రగతిని వివరించారు.

శ్రీలానగర్‌లో శ్రీలానగర్ అప్‌కీపింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జిబిఎస్.నాయుడు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ఎన్.రాజు, వై.సత్యవతి, ఎస్.సత్యారావు పాల్గొన్నారు

ఎంవిపి.కాలనీ : ఎన్ఎస్‌టిఎల్‌లో సంచాలకులు డాక్టర్ అబ్రహం వర్గీస్ జాతీయ జెండాను ఎగురవేశారు. హెచ్‌పిసిఎల్ రిఫైనరీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.రామకృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిఐఎస్ఎఫ్ జవాన్ల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందజేశారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లోని త్రిష్ణ మైదానంలో ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్), అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎకె.బాగ్చి జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించారు. హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) కాలనీ పరేడ్ మైదానంలో సిఎండి హేమంత్ ఖత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ (విఎస్ఇజెడ్)లో జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ మధ్య కాలంలో రూ.1,77,533 కోట్ల ఎగుమతులను సాధించినట్లు చెప్పారు.

విశాఖపట్నం : ఏయు బాస్కెట్ బాల్ మైదానంలో విసి ఆచార్య జి.శశి భూషణరావు జాతీయ పతాకాన్ని

హిందూస్థాన్ షిప్‌యార్డులో....

ఎగురవేశారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్ఛార్జి కమిషనర్ ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ పోర్టులో..

విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యాన అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో జరిగిన వేడుకల్లో పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జెండా ఎగురవేశారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు.

తూర్పు నౌకాదళంలో..

తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ వేడుకల్లో పాల్గొన్నారు. నౌకాదళ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు ఆకట్టుకుంది.

ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో..

ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో జరిగిన వేడుకల్లో సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు, విశ్రాంత ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు, ఉప సంచాలకులు కృష్ణారావు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వేలో..

వాల్తేరు రైల్వే ఫుట్‌బాల్ స్టేడియంలో డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్ కుమార్ సాహూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, సివిల్ డిఫెన్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాల నుంచి రాష్ట్రీయ సలామిని స్వీకరించారు.

విఎంఆర్‌డిఎలో..

విఎంఆర్‌డిఎ కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ ఆవిష్కరించారు. దేశ గొప్పతనాన్ని వివరించారు.

ఎస్‌బిఐ జోనల్ కార్యాలయంలో..

సిరిపురంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశాభివృద్ధిలో బ్యాంకులు, అందులో ఎస్‌బిఐ నిర్వహించిన పాత్రను వివరించారు.

రైల్వేలో గౌరవ వందనం స్వీకరిస్తున్న మనోజ్ కుమార్ సాహూ

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మాట్లాడుతున్న ఎకె.బాగ్చి

కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆ బ్యాంకు ఉపాధ్యక్షులు గోలి రామకృష్ణ జాతీయ జెండా ఎగరేశారు. డైరెక్టర్ బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైసిపి రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్ ఆధ్వర్యాన వైసిపి జిల్లా కార్యాలయంలో వేడుకలు జరిగాయి. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జెండాను ఆవిష్కరించారు.

విశాఖ కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జెసి కె.మయూర్ అశోక్ జెండా ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, పరిపాలన అధికారి ఈశ్వరరావు పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు గండి బాబ్జి, సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. విశాఖ జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో సంస్థకు చెందిన పాత స్థలంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్ వెంకటరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మురళీనగర్ వద్ద ఉన్న సమాచార శాఖ ప్రాంతీయ కార్యాలయం వద్ద ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డాల వెంకట వర్మ రాజు, కెవి.సూర్యనారాయణ, సతీష్ పాల్గొన్నారు. మహారాణి పేటలో ఉన్న సమాచార శాఖ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఉపసంచాలకులు ఎస్‌వి.రమణ ఆవిష్కరించారు. రామ్ నగర్‌లోని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం వద్ద దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యాలయ భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కె. శోభారాణి, సహాయ కార్యనిర్వహణ అధికారి కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్, రోటరీ బ్లడ్ బ్యాంకు సహకారంతో కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. క్రెడాయ్ ఛైర్మన్ కెఎస్ఆర్‌కె.రాజు (సాయి), అధ్యక్షులు ధర్మేందర్ వరద, ఉపాధ్యక్షులు ఇ.అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఎపిఎస్ఆర్‌టిసి ఆధ్వర్యంలో జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎం బి.అప్పలనాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

దువ్వాడ విఎస్ఇజెడ్‌లో...

ఎస్‌బిఐ జోనల్ కార్యాలయంలో...

ఉత్తమ సేవలకు గణతంత్ర పురస్కారాలు

అవార్డు అందుకుంటున్న శంకర్‌ఫౌండేషన్ ప్రతినిధులు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబర్చిన పలువురికి జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎంఎన్.హరేంధిరప్రసాద్, విజయకృష్ణన్ అవార్డులు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అవార్డు అందుకుంటున్న ఆనందపురం ఎంపిడిఒ జానకి

అవార్డు అందుకుంటున్న చోడవరం ఎంపిడిఒ

అవార్డు అందుకుంటున్న ఇరిగేషన్ డిఇఇ రాజేంద్రకుమార్

అవార్డు అందుకుంటున్న నక్కపల్లి ఎంపిడిఒ సీతారామరాజు

ఆనందపురం : ఆనందపురం తహశీల్దార్ పి.శ్యాంప్రసాద్, ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.గంగునాయుడు, స్టాఫ్ నర్సు ఆర్.రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ బి.కోటేశ్వరరావుకు గణతంత్ర దినోత్సవ అవార్డులు లభించాయి.

భీమునిపట్నం : మండల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి కె.రమేష్‌నాయుడుకు ఉత్తమ అధికారిగా అభినందిస్తూ కలెక్టర్ అవార్డు అందజేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

సీతమ్మధార : జోన్ 3, 5 జోనల్ కార్యాలయంలో ఉత్తమ పనితీరు కనబరిచిన వర్క్ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం శ్యామ్, ఆపరేటర్ షీలాకు అడిషనల్ కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు.

మలేరియా విభాగం అధికారులు తులసీరాజ్, సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, సూపర్‌వైజర్ మహందాత అవార్డులు అందుకున్నారు. వీరిని డిఎం అండ్ హెచ్‌ఒ జగదీశ్వరరావు అభినందించారు.

సీతంధార విఆర్‌ఒ షేక్ ఖాదర్ బాబా కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు.

పద్మనాభం : పద్మనాభం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన 8 మందికి సేవా పురస్కారాలు లభించాయి. తహశీల్దార్ కె.ఆనందరావుకు, పద్మనాభం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎ.త్రినాథం, బోని సన్యాసినాయుడు, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, పద్మనాభం ఎంఇఒ కార్యాలయంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ కె.కొండమ్మ అవార్డులు అందుకున్నారు.

ఎంవిపి.కాలనీ : కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నుంచి నీటిపారుదల శాఖ డిఇఇ రాజేంద్ర కుమార్ ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే అత్యధిక కంటి శస్త్రచికిత్సలు చేయడంలో విశేష కృషి చేసినందుకుగాను శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఉత్తమ ఎన్‌జిఒ పురస్కారం లభించింది. ఈ మేరకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ నుంచి అవార్డును శంకర్ ఫౌండేషన్ జిఎం కె.రాధాకృష్ణన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగార్రాజు అందుకున్నారు.

వత్తుపల్లి రమేష్

నక్కపల్లి: మండలంలోని ముగ్గురు అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా పురస్కారం అందుకున్నారు. అనకాపల్లిలో ఆదివారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా తహసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఎంఈఓ నరేష్‌లు సేవా పురస్కారాలను అందుకున్నారు.

రావికమతం: రావికమతం మండల తహసిల్దార్ వెంకట రమణ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

గొలుగొండ: కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ వైఎన్.మూర్తి అవార్డుకు అందుకున్నారు. అనకాపల్లిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రంను అందుకున్నారు.

మలేరియా విభాగ అవార్డు గ్రహీతలను అభినందిస్తున్న డిఎంహెచ్‌ఒ

వైఎన్.మూర్తిని ఎస్ఐ వై.తారకేశ్వరరావుతో పాటు పలువురు అభినందించారు.

అనకాపల్లి : రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా తుమ్మపాల లైబ్రేరియన్, అనకాపల్లి శాఖ గ్రంథాలయం ఇన్చార్జి లైబ్రేరియన్, విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం కోశాధికారి కొసనం శ్రీనివాసరావుకు ఉత్తమ ఉద్యోగి గా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు గ్రామ నాయకులు, గ్రంథాలయ పాఠకుల అభినందించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కరణం రమేష్‌కు గణతంత్ర దినోత్సవ ఉత్తమ సేవ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను అవార్డును స్వీకరించిన నేపథ్యంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, ఎపిఒ వరహాలుబాబు తదితరులు అభినందిచారు.

చోడవరం :రిపబ్లిక్ డే సందర్భంగా చోడవరం ఎంపిడిఒ జివిఎస్ ఆంజనేయులు ఉత్తమ అధికారిగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ నుంచి అవార్డును అందుకున్నారు.ఆయనను మండలంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

పెందుర్తి : స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వత్తుపల్లి రమేష్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

జివిఎంసి అధికారులకు అవార్డులు

ఎంవిపి.కాలనీ : ప్రజలకు ఉత్తమ సేవలను అందించినందుకుగాను జివిఎంసి అధికారులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అవార్డులు అందజేశారు. జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు డి.శ్రీధర్, చిరంజీవులు, పిఆర్‌ఒ నాగేశ్వరరావు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

అవార్డు స్వీకరిస్తున్న జివిఎంసి పిఆర్‌ఒ నాగేశ్వరరావు

అవార్డు అందుకుంటున్న జివిఎంసి ఇఇ చిరంజీవులు

అవార్డు అందుకుంటున్న జివిఎంసి ఇఇ డి.శ్రీధర్

అవార్డు అందుకుంటున్న ఆనందపురం తహశీల్దార్ శ్యాంప్రసాద్

పురస్కారం స్వీకరిస్తున్న నక్కపల్లి తహశీల్దార్ నరసింహమూర్తి

అవార్డు స్వీకరిస్తున్న గొలుగొండ కానిస్టేబుల్

అవార్డు అందుకుంటున్న భీమిలి ఇఒపిఆర్‌డి

అవార్డు అందుకుంటున్న ఆనందపురం డాక్టర్

అవార్డు అందుకుంటున్న రావికమతం తహశీల్దార్

అవార్డు అందుకుంటున్న నక్కపల్లి ఎంఇఒ నరేష్

అవార్డుతో బుచ్చయ్యపేట కంప్యూటర్ ఆపరేటర్

అవార్డు అందుకుంటున్న అనకాపల్లి లైబ్రేరియన్ శ్రీనివాస్

అవార్డు అందుకుంటున్న సీతమ్మధార విఆర్‌ఒ షేక్ ఖాదర్

పాలను తిరిగి ఇస్తామనడం దుర్మార్గం

- పాడి రైతులకు ద్రోహం చేస్తున్న విశాఖ డెయిరీ
- ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు

ప్రజాశక్తి-అనకాపల్లి :పాల రైతులకు విశాఖడెయిరీ వరుసగా ద్రోహాలను పాల్పడుతూ వస్తోందనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మండిపడ్డారు. ఇటీవల ఆవు పాల ధరను బాగా తగ్గించిన డెయిరీ యాజమాన్యం, ఇపుడు పాల సేకరణలో తిరిగి కొన్ని పాలు వెనక్కు ఇచ్చేస్తామని ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఆదివారం అనకాపల్లి దొడ్డి రాము నాయుడు భవనంలో జరిగిన సమావేశంలో కర్రి అప్పారావు మాట్లాడుతూ పాల రైతుల కష్టాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా విశాఖ డెయిరీ వ్యవహరిస్తోందన్నారు. పాల దిగుబడి పెరగడం, మార్కెటింగ్ ఇబ్బందుల దృష్ట్యా ఈ నెల 24 నుంచి విశాఖ డెయిరీకి పోస్తున్న పాలలో పదిశాతం పాలను తిరిగి రైతులకు ఇచ్చేస్తామని, దానికి అంగీకరించకపోతే వారంలో ఒకరోజు పాల కేంద్రానికి సెలవు ప్రకటిస్తామనిరైతులను భయపెట్టడం, బ్లాక్ మెయిల్ చేయడం సమంజసం కాదన్నారు. దీన్ని బట్టి 20 లీటర్లు పాలు పోస్తున్న వారికి రెండు లీటర్లు,10 లీటర్లు ఇచ్చిన వారికి ఒక లీటరు, ఐదు లీటర్లు ఇస్తే అరలీటరు, ఇలా పోసిన మొత్తంలో పదిశాతం పాలు తిరిగి ఇచ్చేస్తామన్నారు. విశాఖ డెయిరీ అంటే ఒక బ్రాండ్, ఇమేజ్ ఉండడంతో లాభాల్లో ఉన్న సంస్థల్లో ఒకటిగా గుర్తింపున్న విశాఖ డెయిరీ యాజమాన్యం ఇలా సభ్యరైతులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డెయిరీ యాజమాన్యం చేతకానితనం, అసమర్ధత తోపాటు చైర్మన్ డెయిరీ మార్కెటింగ్, లావాదేవీలపై దృష్టి పెట్టకుండా రాజకీయాలలో కూరుకు పోవడం వల్లే ఈపరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. డెయిరీ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆవు పాల సేకరణ మునుపటిలా పెంచాలని పాడిరైతు లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, నాయకులు జి.నాయనబాబు, ఎస్.వి.నాయుడు, నర్సింహులు, కన్నం నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కర్రి అప్పారావు

పోరాటాలతోనే ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం: పోరాటాలతోనే ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ సాధ్యమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, ఎస్..రామారావు, దానయ్య అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 1445వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి నాయకులు, కాంట్రాక్టు కార్మికులు కూర్చున్నారు. తొలుత సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్మిక వర్గానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. భారత రాజ్యాంగానికి పాలకులు తూట్లు పొడవాలని చూస్తే ప్రజలు సహించబోరన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి అమలులో అలసత్వం వహిస్తున్న ప్రభుత్వాల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు పనిచేయాలన్నారు. దీక్షల్లో సిహెచ్.నాగరాజు, పి.కామేష్ ఈశ్వరరావు, సూర్యారావు, ప్రసాద్ తదితరులు కూర్చున్నారు.

మందకృష్ణ మాదిగకు అభినందన

కృష్ణమాదిగతో దేముడుబాబు

ప్రజాశక్తి-సబ్బవరం : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంపై యాని యన్ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ బాబు ఇండుగు బిల్లి దేముడుబాబు హర్షం వ్యక్తం చేసి, మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ హక్కులు పోరాటంలో 30ఏళ్లపాటు అలుపెరగని పోరాటం చేయడంతోపాటు చిన్నారులకు గుండె వ్యాధులు, వికలాంగులకు పింఛన్ల కోసం పోరాటం చేసి నేతకు పద్మశ్రీ అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. మంద కృష్ణ మాదిగను స్వయంగా కలిసి పూలగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

కుష్టువ్యాధి గుర్తింపు సర్వే

ప్రజాశక్తి- మునగపాక: స్థానిక సచివాలయం-2 పరిధిలో పలు వీధుల్లో కుష్టువ్యాధి గుర్తింపునకు సర్వే చురుగ్గా సాగుతోంది. సర్వే తీరును అనకాపల్లి జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ ప్రియ ధాత్రి ఆదివారం పరిశీలించారు. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఇంటింటా వ్యక్తులందరినీ నిశితంగా పరీక్షించి ఎవరికైనా చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నచో వారిని వైద్యాధికారిదగ్గరికి తీసుకొని వెళ్లి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ దుర్గా ప్రవల్లిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి -మునగపాక: ఈనెల 29, 30 తేదీలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి తెలిపారు. ఆదివారం స్థానిక మెయిన్ రోడ్‌లోని ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో వాలీబాల్ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 30న ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం మునగపాకలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో మధ్యాహ్నం మూడు గంటలకు ఈ పోటీలు ప్రారంభమౌతాయన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఆడారి లక్ష్మణరావు, ఏ రమణ బాబు, పెంటకోట శ్రీను, ఏ కాశి బాబు, కాండ్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి -చోడవరం : మండలంలోని అంకుపాలెం గ్రామంలో దుర్గాంబిక తీర్థం సందర్భంగా రాష్ట్రస్థాయి,పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు సోమవారంతో ముగుస్తాయి. మూడు రోజులు పాటు జరిగే తీర్థంలో జిల్లాస్థాయి ఎడ్లబళ్లు, గుర్రపు పందేల పోటీలు నిర్వహిస్తున్నారు. అధిక మొత్తంలో ప్రైజ్ మనీ ఉండటంతో సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబళ్ళు, గుర్రాలు పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్నాయి. సోమవారం ముగింపురోజున రాత్రిక డాన్స్ హంగామా ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరి గెలుపునకు కృషి

మాట్లాడుతున్న జెవివి జిల్లా కార్యదర్శి అప్పారావు

ప్రజాశక్తి- అనకాపల్లి : మార్చి నెలలో జరగబోవు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరికి మద్దతు ఇవ్వాలని జిల్లా ప్లీనరీ తీర్మానించినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. ఆదివారం అనకాపల్లి విశ్వశాంతి పబ్లిక్ స్కూల్లో జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్లీనరీ సమావేశం జరిగింది. వచ్చేనెలలో సైన్స్ మాసం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలతో పాటు సర్వేపట్నం, అనకాపల్లి కేంద్రాలలో పెద్ద ఎత్తున బాలోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని స్కూల్స్, కాలేజీలు, కె.జి.బి.వి పైన కేంద్రీకరించి రెగ్యులర్ యాక్టివిటీ నిర్వహించాలని ప్లీనరీ నిర్ణయించినట్లు తెలిపారు.సమావేశంలో కె. రామ్ కుమార్, బి ఉమామహేశ్వరరావు, దినేష్, జీ.కే.ఆర్. స్వామి, శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

శాంతారామ్‌కు ఇండియన్ పోలీస్ మెడల్

ప్రజాశక్తి -మునగపాక: మండల కేంద్రం మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట వెంకట శాంతారామ్‌కు అరుదైన పురస్కారం లభించింది. కొల్‌కతా ఆర్‌పిఎఫ్ విభాగంలో డిఐజిగా విధులు నిర్వహిస్తున్న శాంతారాం ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వే మంత్రిత్వ శాఖ శాంతారామ్‌ను ఈ మెడల్‌కు ఎంపిక చేయగా, రిపబ్లిక్ డే రోజున రాష్ట్రపతి నుంచి అవార్డు స్వీకరించారు. శాంతారామ్ తండ్రి సత్యనారాయణ కూడా ఎస్‌పిగా పోలీస్ శాఖలో రాష్ట్రపతి అవార్డులు అందుకున్నారు. శాంతారామ్ పోలీస్‌మెడల్ ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

శాంతారాం

ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి

ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి

ప్రజాశక్తి- కశింకోట: రేషన్ డిపో ద్వారా నిత్యవసర వస్తువులు తక్కువ ధరకు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి. వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధి ఉన్నప్పటికీ పెరిగే ధరలకు అనుగుణంగా కుటుంబానికి సరిపడే వేతనాలు లేవన్నారు. దీంతో ప్రతి కుటుంబంపైనా అప్పుల భారం తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో కనీసం ఆహార ఉత్పత్తులనైనా కొనుక్కోలేని స్థితిలో ప్రతి మనిషి తినాల్సినంత పౌష్టికాహారాన్ని పొందలేక రక్తహీనతతో బాధపడుతున్నారని, మహిళల్లో రక్తహీనత 52 శాతం నుండి 57శాతానికి పెరగడం ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణాలు పట్టించుకునే స్థితిలో లేవని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా చాలీచాలని నాణ్యతలేని బియ్యంతో సరిపెట్టి చేతులు దులుపుకుంటోందన్నారు. విద్యుత్ ఛార్జీల భారం గుదిబేల్ మనిపిస్తోందన్నారు. ట్రూ ఆఫ్, ఇంధన సర్ ఛార్జీల పేరుతో బిల్లులను భారీగా పెంచేయడంతోపాటు, స్మార్ట్ మీటర్స్ బిగించి, ప్రజలను తొక్కేయాలని చూస్తున్నారన్నారు. వీటిని ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పాల్జేస్తోందన్నారు. ప్రజలు తినడానికి నాణ్యమైన బియ్యంతోపాటు 14రకాల నిత్యావసరాలను రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

పరాధీన దేవాదాయ భూములను ప్రభుత్వపరం చేస్తాం

- ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి ప్రాంతంలో పరాధీనంలో ఉన్న దేవాలయ భూములను ప్రభుత్వ అధీనంలోకి తెస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక గురప్ప సత్రం ఆవరణలో లోకల్ ఫండ్ సత్రం ఆధ్వర్యంలో రెండు హైస్కూళ్లకు చెందిన 30 మందికి సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాదాయ శాఖకు చెందిన ఉద్యోగులకు ఆ భూముల పట్ల శ్రద్ధ లేకపోవడం విచారకరమన్నారు. ఆ శాఖ అధికారులు ఎక్కువ కాలం సెలవుల్లో ఉంటున్నారన్నారు. వారి సహకారంతోనే దేవుడి భూములు స్వాధీనం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో బొద్దపు శ్రీనివాస్, లాలం సోమునాయుడు, ఆడారి ఆదిమూర్తి, సోమలింగపాలెం యూనిస్, వైస్ ఎంపిపి శేషు, గుర్రాల శేఖర్, కూటమి నేతలు, గరల్స్ హైస్కూలు, కొత్తపేట హైస్కూలు విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లోకల్ ఫండ్ సత్రం ఇఒ సాంబశివరావు పాల్గొన్నారు.

రంగోత్సవంలో పతకాల పంట

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని తెనుగుపూడి అంబేద్కర్ గురుకుల విద్యార్థులు జాతీయ స్థాయిలో ముంబైలో జరిగిన రంగోత్సవ పోటీల్లో పతకాల పంట పండించారని ప్రిన్సిపాల్ పాంగి రఘు ఆదివారం తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో పదవతరగతి విద్యార్థులు కె.సుధీర్, బి.సంజయ్, ఎం.జయశంకర్, ఎల్ అక్బర్, ఏడవ తరగతి విద్యార్థులు వి.అఖిల్, నవీన్ కుమార్, పి.చిన్నారావు, ఐదవతరగతి విద్యార్థి పి.జశ్వంత్ బంగారు పతకాలను సాధించారు. ఎనిమిదో తరగతి విద్యార్థి కె.మదన్, ఏడవ తరగతి విద్యార్థులు , జి.జశ్వంత్, ఎం.రాజేష్, ఎం.తేజలకు రజత పతకాలు, ఎనిమిదో తరగతి విద్యార్థి కె.హేమంత్, 6వతరగతి విద్యార్థి వి.వరుణ్ కాంస్య పతకాలను సాధించారన్నారు గణతంత్ర వేడుకల్లో విద్యార్థులను ప్రిన్సిపాల్ రఘు అభినందించారు. అలాగే జిల్లా స్థాయిలో ప్రతిభ సాధించిన విద్యార్థులను, పిఇటి జి. తరుణేశ్వరరావు, ఆర్ట్ టీచర్ అర్జున్ రావు, ప్రభావితమ్మను అభినందించారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఇరటా నరసింహమూర్తి, మాజీ చైర్మన్ ఉల్లి శ్రీను పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్

యథేచ్ఛగా మాంసం,మద్యం విక్రయాలు

ప్రజాశక్తి-కోటవురట్ల:గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆదివారం నిబంధనలకు వ్యతిరేకంగా జోరుగా మాంసం, మద్యం విక్రయాలు జరిగాయి. దాదాపు ప్రతి గ్రామంలో కూడా చికెన్, మటన్ విక్రయాలతో పాటు మద్యం కూడా గ్రామ గ్రామాన అమ్మకాలు జరిగాయి. గణతంత్ర వేడుకల రోజున గ్రామాలలో మాంసం, మద్యం విక్రయాలు చేపట్టకూడదనే నిబంధనలు ఉన్నా ఆ దిశగా గ్రామ, మండల స్థాయి అధికారులు ఎవరు దృష్టి సారించలేదు. కోటవురట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ జరుగుతున్న సమయంలో సైతం మందుబాబు వీరంగం సృష్టించాడు. కార్యాలయ సిబ్బంది సైతం అసహనం వ్యక్తం చేశారు. అధికారుల వైఫల్యం కారణంగానే మండల వ్యాప్తంగా మాంసం, మద్యం అమ్మకాలు జోరుగా సాగాయని మండలంలో పలువురు విమర్శించారు.

మాడుగులలో మాంసం దుకాణంలో చేపడుతున్న అమ్మకాలు

కోటవురట్లలో మద్యం సేవించి నిద్రిస్తున్న మందుబాబు

మాడుగుల :మాడుగుల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం రోజున కూడా మాంసం, మద్యం ఏరులై పారింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంతో ఘనంగా నిర్వహించారు. మాడుగుల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మాంసం, మద్యం దుకాణాలు తెరుచుకున్నాయి. దీనిపై అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరించారు. గణతంత్ర దినోత్సవం నాడు మద్యం, మాంసం విక్రయించు కూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ పట్టినట్టుగా వ్యవహరించారు. మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించినా ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించిన తీరుపై పలువురు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

గాంధీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో బీబీ.పట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో రిపబ్లిక్ డేను పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మధు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పాఠశాలలో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి టీవీఎన్.గుప్త, ట్రెజరర్ పి.సంతోషి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనాధు శ్రీను, వెలగా నారాయణరావు, సుతాపల్లి శ్రావణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అప్పారావు, ఎంఈఒ పి.జగ్గారావు, మండల నాయకులు శ్రీకాకుళపు రమేష్, కార్యదర్శి ఆకుల కిశోర్ గుప్త, ట్రెజరర్ పెనుగొండ సోమరాజు పాల్గొన్నారు.

8న లక్ష ప్రమిదల దీపారాధన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:స్థానిక శ్రీ షిరిడిసాయి ఆలయ ప్రాంగణం ఎన్టీఆర్ స్టేడియంలో ఫిబ్రవరి 8న లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామని షిరిడి సాయి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను, పోస్టర్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకడ హారతి, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 5గంటలకు దీపారాధన కార్యక్రమాన్ని శాసనసభ్యాధ్యక్షులు సి.హెచ్. అయ్యన్నపాత్రుడు దంపతులు ప్రారంభిస్తారని తెలిపారు.

4న అభయాంజనేయ స్వామి తీర్థం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: స్థానిక శివపురంలో అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవాలను ఫిబ్రవరి 4న మంగళవారం జరపనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా తీర్థ మహోత్సవాల కరపత్రాలు, పోస్టర్లను శనివారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోలాటాలు, డాన్స్ బేబీ డాన్స్ ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

శంకుస్థాపన చేస్తున్న వెంకటేష్

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని గునుపూడి నుండి గోపాలపట్నం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శంకుస్థాపన చేశారు. కోటి 35 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా బాల వినాయక తీర్థం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక 5 రోడ్ల జంక్షన్ వద్ద బాల వినాయక దేవాలయంలో 55వ సంక్రాంతి తీర్థ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, 25వ వార్డ్ కౌన్సిలర్ రాజేష్ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆలయ మర్యాదలతో వీరిని స్వాగతం పలికారు.గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఆలయంలో జరుగుతున్న అన్నదానం నిలిచిపోయిందని, దేవాదాయ శాఖలో ఆలయాన్ని కలపడానికి కుట్రలు జరిగాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మధుబాబు, సత్తిబాబు పూర్వ కమిటీ ఆధ్వర్యంలో తిరిగి తీర్థ మహోత్సవాలను కొనసాగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పాత కమిటీ సభ్యులను విజయ్ సత్కరించారు. ఆలయంలో అన్నదానం నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కమిటీని కోరారు.

సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

పరామర్శిస్తున్న రాజేష్

సీతారాం కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి-నాతవరం:ఇటీవల ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అనకాపల్లి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ఇటంశెట్టి సీతారాంకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తెలిపారు. నాతవరంలో సీతారాం ఇంటికి వెళ్ళి, ఆయనను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సీతారాం కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల ప్రెసిడెంట్ నందిపల్లి రమణ, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, పారుపల్లి కొండబాబు, నేతలు విజయ్ కుమార్, మాణిక్యం పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు

ప్రజాశక్తి- రావికమతం:మండల కేంద్రం నుంచి మరుపాక వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర తారు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డు పూర్తిగా గుంతలుగా ఏర్పడి శిధిలావస్థకు చేరుకోవడంతో వాటిని పూడ్చే పనులు చేపట్టారు. ఇందుకుగాను రూ. 5 లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు కాంట్రాక్టర్ తెలిపారు.

మరమ్మతు చేపడుతున్న కూలీలు

దుప్పట్లు ఇస్తున్న సర్పంచ్

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-చీడికాడ:వరహాపురం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి సత్తిబాబు జెండా ఎగరవేసి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హౌస్ ఆఫ్ పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పురుషోత్తం ఆర్థిక సహాయంతో గ్రామంలో పేద ప్రజలకు సర్పంచ్ గొల్లవెల్లి చిన్నమ్మలు రాజబాబు, పెద్దలు దగ్గుపాటి ఉషారాణి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్ల పంపిణీపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అరకు ఉత్సవాలతో ప్రజాధనం వృథా

ప్రజాశక్తి అరకులోయ రూరల్:అరకు చలి ఉత్సవాల పేరుతో కోట్లు ఖర్చు పెట్టడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన ఆశ్రమ హాస్టల్ లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ చేయరు గాని ప్రజాధనం వృథా చేసి చలి ఉత్సవం జరపడం సరికాదన్నారు. పర్యాటక కేంద్రమైన బొర్రా గృహాలు, పద్మాపురం గార్డెన్, చాపరాయి, గిరిజన మ్యూజియం, కొత్తపల్లి జలపాతంలో వస్తున్న ఆదాయంలో కనీసం కనీసం 25 శాతం స్థానిక ఆదివాసీ అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. బినామీ పేరుతో నిర్మిస్తున్న పెద్ద, పెద్ద లాడ్జీలు, రిసార్ట్స్ నిర్మాణాలను ఆపాలని,1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. టూరిజం శాఖలో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని తెలిపారు. టూరిజం శాఖలో వస్తున్న ఖర్చు ఆదాయలపై శ్వేత పత్రం విడుదల చేసి వచ్చిన ఆదాయంతో కొంత గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. చలి ఉత్సవాలు పేరుతో కోట్లు ఖర్చులు పెట్టే కన్నా చలికాలంలో చలికి అల్లాడుతున్న 120 గిరిజన సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న 50 వేల మంది ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అరకులోయలో ప్రభుత్వం నిర్వహిస్తున్న చలి ఉత్సవాలతో ఆదివాసిలకు ఒరిగేదేమీ లేదన్నారు.

వార్డు సభ్యురాలు రాజీనామా

ప్రజాశక్తి-చింతపల్లి: పంచాయితి పరిధిలోని నాలుగో వార్డ్ సభ్యురాలు రీమల యూనీస్ రాణి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఆమె తన తండ్రి రీమల ఆనంద్ తో కలిసి శనివారం చింతపల్లి ఎంపీడీవో యువిఎస్ శ్రీనివాసరావుకు అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2023 ఆగస్టు 19న జరిగిన ఉప ఎన్నికలలో చింతపల్లి పంచాయితి నాల్గవ వార్డు సభ్యురాలుగా టిడిపి బలపరిచిన అభ్యర్థిగా విజయం సాధించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్. స్టేడియంలో జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఎస్‌పి. తుహిన్ సిన్హాతో కమాండరు మన్మధరావు సారధ్యంలో పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి వివరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అభివృద్ధిని తెలియజేసే శకటాలను ప్రదర్శించగా, వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధకశాఖ శకటానికి మొదటి బహుమతి, గిరిజన సంక్షేమశాఖ శకటానికి రెండవ బహుమతి, ఎపిఇపిడిసిఎల్ శకటానికి మూడవ బహుమతి లభించగా, కన్సులేషను బహుమతులలో డిఆర్‌డిఎ, ఎపిఐఐసి, రవాణాశాఖ శకటాలు వరసగా మూడు బహుమతులను గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఉత్తమ ప్రతిభకనబరిచిన జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బందికి జిల్లా కలెక్టరు ప్రశంశా పత్రాలు అందజేసారు. కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి,

కశింకోటలో విద్యార్థుల విన్యాసాలు

ఇపిడిసిఎల్ సిఎండి పృధ్వీతేజ్ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, గవర కార్పొరేషను చైర్మన్ ఎం.సురేంద్ర, డిఆర్ఒ వై. సత్యనారాయణ రావు, ఆర్‌డిఒలు షేక్ ఆయిషా, వి.వి. రమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎఎస్‌పిలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన్ రావు, డిఎస్‌పిలు బి.అప్పారావు, శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, ఈ.శ్రీనివాసులు, మోహన్ రావు, పి.నాగేశ్వరరావు, ఏ.వో ఎ.రామకుమార్, పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 70 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎఎంఎఎల్ కాలేజీలో కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు ఆర్ఎఆర్ఎస్‌లో ఎడిఆర్ డాక్టర్ సిహెచ్ ముకుందరావు, కోర్టు సముదాయంలో జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్ వాకర్స్ క్లబ్‌లో అధ్యక్షులు రాపేటి నారాయణరావు, తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదరం నాగేశ్వరరావు జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు జనసేనకార్యాలయంలోరిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శరగడం

పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యార్థుల కవాతు

నూకరాజు, రిటైర్డ్ ఎమ్మార్వో కనకారావు పతాక ఆవిష్కరణ చేశారు.

దేవరాపల్లి :రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, మండల పరిషత్ వద్ద ఎంపిడిఒ ఎం వి సువర్ణ రాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ టి. మల్లేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఎంఇఒ బి. పడాల్ దాస్, పిహెచ్‌సి వద్ద డాక్టర్ పూజ్య మేఘన, తెనుగుపూడి బాలుర గురుకులంలో ప్రిన్సిపల్ పి.రఘు, బేదపూడి కస్తూరి భా బాలికల విద్యాలయంలో ఎస్ఒ భువన మాధురి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతల బుల్లి లక్ష్మి, జడ్పిటిసి కర్రీ సత్యం, ఎంపీటీసీ మొల్లి కష్ణమూర్తి పాల్గొన్నారు.

రాంబిల్లి :మూలజంప జెడ్‌పిహెచ్ఎస్‌లో హెచ్ఎం జగదీష్ జెండా ఆవిష్కరించగా, సర్పంచ్ వేగి అచ్చినాయుడు, మాజీ సర్పంచ్ వేగిరాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్ పాల్గొన్నారు

అచ్యుతాపురంలో...

సబ్బవరం : దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాశరావు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి చిన్నకృష్ణ, మండల పరిషత్ వద్ద ఎంపిపి బోకం సూర్యకుమారి, ఎంపిడిఒ పి పద్మజ, పోలీస్ స్టేషన్లో సిఐ పిన్నింటి రమణ సబ్బవరం పంచాయతీ కార్యాలయంలో డి. ప్రసాదరావు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ పి. మురళీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చోడవరం : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్

మాకవరపాలెం ఇమ్మానుయేలు ప్రాంగణంలో..

ఎ.రామారావు, ఎంపిడిఒ ఆంజనేయులు, పంచాయతీ ఈవో నారాయణరావు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట సెయింట్ ఆన్స్ పాఠశాలలో డైరెక్టర్ నోబెల్ కుమార్, ప్రిన్సిపాల్ అనురాధ, పంచాయతీ కార్యలయం వద్ద సర్పంచ్ జయ రజని, మండల ఉపాధ్యక్షుడు పెంటకోట జ్యోతి, బాలురు హైస్కూల్‌లో హెచ్ఎం అప్పారావు, విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద నంబా రమణ, నారాయణరావు, సత్యనారాయణ, పరవాడపాలెంలో సర్పంచ్ బలిజి మంగ, అచ్చెర్లలో నైనంశెట్టి రమణారావు, తాళ్ళ పాలెం గాయత్రి హైస్కూల్‌లో కర్సపెండెంట్ కుమార్, ప్రిన్సిపాల్ నగేష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు

అచ్యుతాపురం : ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో జాతీయజెండాలను ఆవిష్కరించారు. వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో మండల వికలాంగుల సంక్షేమ సంఘంఅధ్యక్షులు ఇవి పరుశురాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆశ్రమ పాఠశాల ఇన్‌ఛార్జి పి శ్రీను, జాతీయ అవార్డు గ్రహీత పిఎస్ టి పట్నాయక

గొలుగొండలో..

పాల్గొన్నారు.

మునగపాక: స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి ప్రసాదరావు, మండల పరిషత్ వద్ద ఎంపిడిఒ ఉషారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిపి మళ్ల జయలక్ష్మి, ఎంఇఒ బుద్ధ శివ నాయుడు, ఎఒ ప్రసాద్ కుమార్, ప్రియదర్శిని స్కూల్ కరస్పాండెంట్ వీరి నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సామాజిక వేదిక వద్ద జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు, ఎయిమ్ విశాఖ జిల్లా అధ్యక్షులు నేతల బోగేష్ అంబేద్కర్‌కు నివాళలర్పించారు. అంబేద్కర్ చిత్రపటాలను కాలనీలోని ఇంటింటికి పంపిణీ చేశారు.

కె.కోటపాడు : మండల పరిషత్ వద్ద ఎఒ ఎస్ అప్పలరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఆర్ ధనుంజయ్, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ డి రమేష్ బాబు,

రోలుగుంటలో ఆశాలకు బహుమతుల ప్రదానం

అయ్యన్న కళాశాలలో పాఠశాల కరస్పాండెంట్ డా.ఎస్‌కె. ఖాసీం, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ మంగతాయారు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పద్మావతి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎంపిపి రెడ్డి జగన్మోహన్, ఎంఇఒలు డివిడి ప్రసాద్ సత్యనారాయణ పాల్గొన్నారు.

యలమంచిలి :మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాదరాజు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కె.వరహాలు, మండల పరిషత్‌లో ఎంపిడిఒ కొండలరావు, సబ్‌జైలులో సూపరెంటిండెంట్ ఎం.ప్రసాదరాఇవు, కొత్త పేట ఉన్నతపాఠశాలలో హెచ్ఎం వెంకటరమణ, పదవ సచివాలయంలో కొఠారు శ్రీనివాసరావు జాతీయజెండాను ఆవిష్కరించారు.

నక్కపల్లి:జిల్లాలో వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లిలో తహసీల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, సీఐ కుమారస్వామిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కోటవురట్ల: మాకవరపాలెం మండలం తామరం గ్రామంలో ఇమ్మానియేల్ కళాశాలలో గణతంత్ర వేడుకలు జీవన్ రాయ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు జర్మనీ దేశానికి చెందిన డోరిస్ విమ్ కాలర్ హాజరయ్యారు. కనక సుందర్రావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నేత డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

రావికమతం:ఎంపీడీవో వెంకన్నబాబు, ఎంపీపీ పైల రాజు, ఎస్సై రఘువర్మల ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

కోటవురట్ల:తహసిల్దార్ తిరుమల బాబు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావులు జెండాలను ఆవిష్కరించారు. జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, సర్పంచ్ అనిల్ కుమార్,ఎంపీటీసీ సభ్యులు దత్తుడు రాజు, సూర్యరావు, రాంబాబు, మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, డిటి రమేష్, ఎంఈఓ రామారావు, పిఆర్ ఇంజనీర్ వర్మ, ఎంఈఓ 2 జోష్ పాల్గొన్నారు.

నాతవరం:మండలంలో ఎస్సై సిహెచ్ భీమరాజు, తహసిల్దార్ ఎ.వేణుగోపాల్, ఏవో పార్థసారథి జాతీయ జెండాలు ఎగురవేశారు.

నర్సీపట్నం టౌన్: స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో గ్రంథాలయం వద్ద గ్రంథాలయధికారిణి దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి. ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ వద్ద గణతంత్ర వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ ఎంవివిఎస్ భానుమూర్తి పాల్గొన్నారు. ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. డైరెక్టర్ హెచ్ఆర్ డాక్టర్ వివిఎబి బంగార్రాజు, స్పేసేస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏఆర్ కె రెడ్డి పాల్గొన్నారు.

చీడికాడ:మండలంలోని కొండల కొత్తూరు గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ జిల్లా ఇన్చార్జి నాయకులు పుట్టా రంగయ్య నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మేడపు రెడ్డి శ్రీనివాసు, మండ అధ్యక్షులు పాతాళం బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట:మండలంలోని బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైద్యాధికారులు సునీత, శ్రీనివాసరాజులు పాల్గొన్నారు. ఆశాలకు వైద్యాధికారి సునీత బహుమతులను అందించారు. ఎంపిడిఒ సూర్యనాగేశ్వరరావు, తహశీల్దార్ సీహెచ్.నాగమ్మ, పిహెచ్‌సిలో డాక్టర్ విజయలక్ష్మీ ఆద్వర్యంలో జెండా ఎగురవేశారు.

గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామంలో గణతంత్ర దినోత్సవంలో వాసవి క్లబ్ యూత్ ఏటిగైరంపేట సభ్యులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. యూత్ ఏటిగైరంపేట వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వాసవి క్లబ్ సెక్రటరీ సంజీవరావు, సూరిబాబు, కేతవరపు భాస్కరరావు, వెచ్చ సత్యనారాయణ, గవర రాజు పాల్గొన్నారు

గొలుగొండతహశీల్దార్ పి.శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. డిప్యూటీ తహశీల్దార్ చైన్లు పాల్గొన్నారు. ఎంపిడిఒ మేరీరోజ్, ఎంపిపి గజ్జలపు మణికుమారి జెండా ఎగురవేశారు. కృష్ణదేవిపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, గొలుగొండ ఎక్సైజ్ స్టేషన్‌లో వేడుకలు జరిగాయి.

మాడుగుల:స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, ఎంపీపీ రాజారాం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కే మూర్తి బాబు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: స్థానిక శారద నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర రవీంద్ర భారతి పాఠశాలల ఇన్చార్జ్ యెన్.వెంకటేష్, సీ.జీ.యం.జీ.ఆర్.వసంత, ప్రిన్సిపాల్ గిరిధర్, డివిజనల్ ఇంచార్జ్ గోవింద్ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సురేంద్ర, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో వివి రమణ, అలాగే ఎంపిడిఓ ఉషశ్రీ తహశీల్దార్ రామారావులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుకల రవణమ్మ, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో స్వీట్లు అందజేస్తున్న ఆర్‌డిఒ రమణ